క్లుప్తంగా

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను కలిసిన టీటీయూ నేతలు



వెంకట నర్సింహారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీటీయూ నేతలు

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ నూతన డైరెక్టర్ ఈ వెంకట నర్సింహారెడ్డిని గురువారం టీటీయూ నేతలు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మనిపాల్‌రెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు అలీమ్, రంగారెడ్డి జనరల్ సెక్రటరీ రమేష్, హైదరాబాద్ జనరల్ సెక్రటరీ అజార్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి మాడ్గుల విద్యార్థులు



విద్యార్థులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మాడ్గుల: మండలంలోని ఇర్విన్ గ్రామ జెడ్పీ హెచ్ఎస్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. గురువారం విద్యార్థులు అఖిల, చరణ్‌తేజను పాఠశాల ఆవరణలో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, అశోక్, శ్రీశైలం, రాజురెడ్డి, హరీష్, రమేష్, రాము, ఉదయ్, ప్రధానోపాధ్యాయులు పర్వతాలు పాల్గొన్నారు.

పదవులు శాశ్వతం కాదు

జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి: పదవులు శాశ్వతం కాదని, రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవలు అందిస్తామని జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యుల ఐదేళ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా గురువారం ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. మాజీ ఎంపీపీ నిర్మలతో పాటు, జెడ్పీటీసీ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ముత్యాలు, మాజీ ఎంపీపీ నిర్మల, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీకాంత్, తహసీల్దార్ రంగారెడ్డి, ఎంపీటీసీలు రమేష్, హేమరాజు, సోని, సుధాకర్‌రెడ్డి, రఘునాయక్, కో ఆప్షన్ ఇమ్రాన్, శ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచులు లలిత, జ్యోతయ్య, రేణురెడ్డి, రాజేందర్‌రెడ్డి రాఘవేందర్ పాల్గొన్నారు.

'ప్రత్యేక' బాధ్యతలు



ఇబ్రహీంపట్నం ప్రత్యేక అధికారి నవీన్‌కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల ప్రజాపరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఎంపీడీవో వెంకటమ్మ, ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఎంపీఓ లక్‌పతి నాయక్ ఆయనకు శాలువా కప్పి స్వాగతం పలికారు.

పద్మజారమణికి యాచారం బాధ్యతలు

యాచారం: జిల్లా సంక్షేమాధికారిణి పద్మజా రమణి యాచారం మండల ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

శుభాకాంక్షలు..



కమిషనర్‌ను సన్మానిస్తున్న నాయకులు

తుర్కయంజాల్: మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.అమరేందర్‌రెడ్డిని గురువారం పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు తూళ్ల నరసింహగౌడ్, కౌన్సిలర్ కరాడి శ్రీలతఅనిల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ కొండ్రు పురుషోత్తం, నాయకులు పలుస శ్రావణ్ కుమార్‌గౌడ్, తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, నాయకులు మేతరి అశోక్, చందు, నరేందర్ తదితరులు ఉన్నారు.

నాలుగు మండలాలకు ఒక్కరే

మహా నగరానికి కూతవేటు దూరంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విద్యపై పర్యవేక్షణ కొరవడింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు కలిపి ఒక్కరే విద్యాధికారి ఉన్నారు. దీంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్న ప్రభుత్వ మాటలు నీటి మీది రాతలుగా మారాయి.

- నియోజవర్గంలో కొనసాగుతున్న ఇన్‌చార్జి ఎంఈఓ
- విద్యపై కొరవడిన పర్యవేక్షణ
- విద్యాధికారి పోస్టులు భర్తీ చేయాలని అభ్యర్థన



పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాల

ఇబ్రహీంపట్నం రూరల్: నాలుగు మండలాలకు ఒక్కడే మండల విద్యాధికారి. ఏ మండలానికి ఎప్పుడు వెలుతాడో తెలియని పరిస్థితి. నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల బాగోగులు చూడాల్సిన విద్యాధికారి ఎక్కడా సరైన పర్యవేక్షణ చేయలేకపోతున్నారు. నాలుగు మండలాలకు ఒకే ఒక్కడు ఉండటంతో ఏమి చేయలేని దుస్థితి నెలకొంది. సొంత పాఠశాలకే సమయం ఇవ్వలేకపోతున్నామని దీంతో విద్యార్థుల బాగోగులకు ఇబ్బంది కలుగుతుందని వాపోతున్నారు.

ప్రాధాన్యం ఇవ్వలేక..

నియోజకవర్గంలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలకు ప్రస్తుతం ఇన్‌చార్జి మండల విద్యాధికారిగా పోచారం గెజిటెడ్ హెడ్‌మాస్టర్ వెంకట్‌రెడ్డి పని చేస్తున్నారు. 2015 నుంచి నేటి వరకు ఇబ్రహీంపట్నం మండలానికి ఇన్‌చార్జి విద్యాధికారిగా ఈయనే ఉన్నారు. రెండేళ్ల క్రితం మంచాల మండలానికి, అదే ఏడాది నుంచి యాచారం, ఆరు నెలల నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలకు సైతం విద్యాధికారిగా పని చేస్తున్నారు. అసలే ఇన్‌చార్జి దానికి తోడుగా మరో మూడు మండలాలకు పని చేయడంతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన సౌకర్యాలు కల్పించడంలో నిరంతరం స్పందించాలి. కానీ ఇన్‌చార్జి పాలన ఉండటంతో ఎక్కడ ప్రాధాన్యం ఇవ్వలేక పోతున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో 50 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వీటిలో 5,242 మంది విద్యార్థులున్నారు. మంచాలలో 43 ప్రభుత్వ బడులు ఉండగా వాటిలో 3,700, యాచారంలో 48 బడులు ఉండగా 4,200 మంది విద్యార్థులు, అబ్దుల్లాపూర్‌మెట్ 52 పాఠశాలల్లో 6,000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

సొంత బడికి సమయం లేదు

నియోజకవర్గంలో మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న వెంకట్‌రెడ్డి ప్రస్తుతం పోచారం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా ఉన్నారు. అక్కడి నుంచే మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం, మండలాలకు విద్యాధికారిగా కొనసాగుతున్నారు. 2015 నుంచి ఇన్‌చార్జి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రెడ్డి చర్లపటేల్‌గూడలో పని చేసి ఇటీవలే పోచారం ప్రభుత్వ బడికి బదిలీపై వెళ్లారు. అక్కడి నుంచే నాలుగు మండలాలకు పని చేస్తున్నారు.

అధిక పనిభారం



2015 నుంచి ఇన్‌చార్జి ఎంఈఓగా ఇబ్రహీంపట్నంలో విధులు నిర్వర్తిస్తున్నాను. ఒకే మండలం ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండే కానీ ఇప్పుడు పని భారం పెరిగింది. పర్యవేక్షణ అవసరం ఉంది. మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల బాధ్యతలు భారంగా మారాయి. ప్రభుత్వం పర్మినెంట్ మండల విద్యాధికారులను కేటాయిస్తే బాగుంటుంది. విద్యావ్యవస్థను బాగుచేయడానికి వీలవుతుంది.

– వెంకట్‌రెడ్డి, ఎంఈఓ, ఇబ్రహీంపట్నం

సాగుపై భరోసా కల్పించాలి

పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: రైతులకు సాగుపై భరోసా కల్పించాలని ఎంపీపటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, రుణమాఫీని అమలు చేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో రైతుల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కృషి చేస్తోందన్నారు. ఎరువులు, విత్తనాలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. పీఏసీఎస్‌ల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు లింగారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, యాదమ్మ, బాల్‌రెడ్డి, టీ యాదమ్మ, శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ వరప్రసాద్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సరస్వతి, ఏఈఓ రఘు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



మండల ప్రత్యేక అధికారి సుజాతను సత్కరిస్తున్న ఎంపీడీఓ మాధురి

ఆమనగల్లు: మండల ప్రత్యేక అధికారిగా మహేశ్వరం వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తున్న సబ్ డివిజన్ ఏడీ సుజాత గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ పదవీకాలం పూర్తి కావడంతో మహేశ్వరం ఏడీఏ సుజాతను ఆమనగల్లు మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. మండల ప్రత్యేక అధికారి సుజాతను ఎంపీడీఓ కుసుమ మాధురి, సిబ్బంది సత్కరించారు.

మంచాల ప్రత్యేకాధికారిగా సుభాషిణి

మంచాల: మంచాల మండల ప్రత్యేకాధికారిగా అడిషనల్ డీఆర్‌డీఓ సుభాషిణి గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల కార్యాలయంలో ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీఓ మదుసూధన్‌చారి, సూపరింటెండెంట్ జంగయ్య తదితరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తొలి అమరుడికి నీరాజనం



కడ్తాల్: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

కడ్తాల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో చండీశ్వరయూత్, కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వెంకటేశ్, సీహెచ్.వెంకటేశ్, యాదయ్య, రమేశ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కురుమసంఘం ఆధ్వర్యంలో..



తుర్కయంజాల్: కురుమసంఘం సభ్యుల ఆధ్వర్యంలో..

తుర్కయంజాల్: దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్ కురుమసంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాబయ్య, నరసింహ, రాజు, కొమురయ్య, లింగమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ నిత్యారెడ్డి, మాజీ ఎంపీపీ నర్మద

జెడ్పీటీసీ మర్రి నిత్యారెడ్డి

మంచాల: గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని మంచాల జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యారెడ్డి, మాజీ ఎంపీపీ నర్మద అన్నారు. గురువారం మండలంలోని బండలేమూర్ గ్రామంలో రూ.5లక్షల జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిత్యారెడ్డి మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి ఐదేళ్ల కాలంలో ఎంతో కృషి చేశామన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిధులు తీసుకొని వచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలు కూడా అదేస్థాయిలో ఆదరణ ఇచ్చారన్నారు. ఐదేళ్ల పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మధుసూధన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌నాయక్, చంద్రయ్య, కిషన్‌నాయక్, ఐలయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పరామర్శ

కడ్తాల్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ అన్నారు. యాదయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామన్నారు. గురువారం యాదయ్య కుటుంబ సభ్యులను ప్రీతమ్ పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను బలోపేతం చేయాలి

మంచాల: నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా అంగన్ వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, ఎంపీడీఓ బాలశంకర్, సూపర్ వైజర్లు సత్తమ్మ, తులసి, సరళ అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఢిల్లీ శ్రీను కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ పరామర్శించారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు మధు, నర్సింహ, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, నర్సిరెడ్డి, నరేశ్, పరమేశ్, ప్రవీణ్, వీరయ్య, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఢిల్లీ శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. గురువారం బాధిత కుటుంబాన్ని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు లాయక్ అలీ, అశోక్, వెంకటేశ్, మహేందర్‌రెడ్డి, మహేశ్, శివశంకర్, జంగయ్య, బాలరాజు, లక్ష్మీనారాయణ, శ్రీశైలం,జంగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలను నివేదిస్తాం

డీసీఓ ధాత్రిదేవి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీఓ ధాత్రిదేవి

మంచాల: రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని డీసీఓ ధాత్రిదేవి అన్నారు. గురువారం మంచాల పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో చైర్మన్ వెదెరె హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక్కడ రైతులు పెద్ద సంఖ్యలో వచ్చి తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం చాలా మంచి పరిణామమన్నారు. కచ్చితంగా రైతుల నుంచి వచ్చిన అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు వెంకటేష్, సత్యనారాయణ, రమేష్, మణెమ్మ, అమృతమ్మ, వేణుగోపాల్ రావు, సీఈఓ శ్రీనివాస్, వ్యవసాయాధికారి జ్యోతిశ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చోరీలపై అవగాహన ర్యాలీ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

యాచారం: పక్షం రోజుల వ్యవధిలోనే పలు ఇళ్లల్లో చోరీలకు గుర్తు తెలియని వ్యక్తులు యత్నించడంతో గురువారం గ్రామంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాలనీల్లో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చోరీలకు వస్తే వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. బంధువుల ఇళ్లకు, శుభకార్యాలకు వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు, డబ్బులు, బంగారు నగలు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ మహిళా కూలీలకు దరఖాస్తులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల ఉపాధి హామీ పథకం కింద పని చేసే మహిళలు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ఈ నెల 20 లోపు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ఏపీఓ తిరుపతాచారి తెలిపారు. బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, టైలరింగ్, జూట్ బ్యాగ్స్ తయారీలపై శిక్షణను 30 రోజుల పాటు ఇబ్రహీంపట్నంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, ఉపాధి హామీ పనులను వంద రోజులు పూర్తి చేసిన 19 నుంచి 45 ఏళ్ల లోపు మహిళలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనంతోపాటు యూనిఫాంలను ఇవ్వడమేగాక శిక్షణ పొందినట్లు సర్టిఫికేట్లను అందజేస్తామని తెలిపారు.

నీట్ విద్యార్థులకు భరోసానివ్వాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్



తుర్కయంజాల్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తదితరులు



కడ్తాల్: విద్యార్థులతో మాట్లాడుతున్న షాబుద్దీన్

తుర్కయంజాల్: నీట్ పరీక్ష లీకేజీలను నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన బంద్ తుర్కయంజాల్‌లో విజయవంతం అయింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.శివకుమార్ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష లీకేజీలతో నష్టపోయిన విద్యార్థులు, తల్లిదండ్రులకు భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. కేంద్రం విద్యార్థులకు క్షమాపణ చెప్పి, రాష్ట్రాలకు పరీక్ష నిర్వహణ బాధ్యతను అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, శివ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రానిదే బాధ్యత

కడ్తాల్: నీట్ పేపర్ లీక్ ఉదంతానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రధాని నరేంద్రమోదీ తన పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కళాశాలలు, యూనివర్సిటీల బంద్‌కు విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన మేరకు గురువారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భానుకిరణ్, రాజేశ్, రవి, ప్రవీణ్, విజయ్, లడ్డూ, దర్శన్, పవన్, చరణ్, దినేశ్, శ్రీకాంత్, యశ్వంత్, వినోద్ తదితరులు ఉన్నారు.

బంద్ విజయవంతం

ఆమనగల్లు: నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ పట్టణంలో విజయవంతమైంది. ఆమనగల్లులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ఫరీద్ నాయకులు మహేష్, అతీఫ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

బంద్ సక్సెస్

ఇబ్రహీంపట్నం: నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం విద్యాసంస్థల బంద్ సక్సెస్ అయింది. ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు వంశీ, కార్యదర్శి తరంగ్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షల నిర్వహణలో విఫలమైన కేంద్ర ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ తోపాటు శ్రీకాంత్, వినోద్, మధు, వరణ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు విజయ్, అయాన్, తేజ, రామ్‌చరణ్, భానులు పాల్గొన్నారు.

బంద్ సక్సెస్..

యాచారం: నీట్ పేపర్ లీకేజీపై బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, 2024 నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని విద్యార్థి సంఘాల ఇచ్చిన బంద్ గురువారం యాచారం మండలంలో వియవంతమైంది. ఎస్ఎఫ్ఐ శ్రేణులు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసేయించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

అబ్దుల్లాపూర్‌మెట్: నీట్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా బంద్‌లో భాగంగా మండల ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను మూసివేయించారు.



ఆమనగల్లు: బంద్ అనంతరం మాట్లాడుతున్న నాయకులు



ఇబ్రహీంపట్నంలో విద్యాసంస్థల బంద్‌లో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ నాయకులు



యాచారంలో పాఠశాలల బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ శ్రేణులు